Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 252 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 20 - 5 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# మత్స్యకార కుటుంబంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భోజనం

## - కుటుంబ సభ్యులతో కలిసి కింద కూర్చుని భోజనం చేసిన సీఎం



**కావలి, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంటలో ఓ మత్స్యకార కుటుంబం ఇంట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భోజనం చేశారు. మార్కెట్‌లో స్వయంగా చేపలు కొనుగోలు చేసి...స్థానిక మత్స్యకారుని ఇంటికి వెళ్లి వండించుకుని తిన్నారు. కుటుంబ సభ్యుడిలా వారితో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో పర్యటించారు. కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్నఅనంతరం స్థానిక చేపల మార్కెట్‌ను సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. అక్కడ ఉన్న7 మహిళా వ్యాపారుల నుంచి చేపలు కొనుగోలు చేశారు. మార్కెట్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రికి మత్స్యకారుడు తానంగారి బాబు, ఆయన కుమారుడు గిరి స్వాగతం పలికారు. సీఎం తమ మార్కెట్‌కు రావడం పట్ల మత్స్యకారులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు. మత్స్యకారుడు తానంగారి బాబుతో మాట్లాడిన ముఖ్యమంత్రి... వారి జీవనోపాధి, చేపల వేట పరిస్థితులు, మార్కెట్‌లో చేపల విక్రయాలపై అడిగి తెలుసుకున్నారు. 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా ఏడాదికి అందుతోన్న రూ.20 వేల ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని బాబు సీఎంకు వివరించారు. స్థానికంగా లభించే చేపల రకాల గురించి సీఎం ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.

**మత్స్యకారుడి ఇంట...ముఖ్యమంత్రి భోజనం**

మార్కెట్‌లో సందర్శన అనంతరం స్థానిక మత్స్యకారుడు తానంగారి బాబు ఆహ్వానం మేరకు సీఎం వారి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో కొనుగోలు చేసిన చేపలు తీసుకుని వెళ్లారు. తానంగారి బాబు సతీమణి వెంకమ్మ ముఖ్యమంత్రి తెచ్చిన చేపలను తమ ఇంట్లో వండారు. వెంకమ్మ చేపల పులుసు పెట్టే సమయంలో సీఎం చంద్రబాబు అక్కడే ఉండి కూర వండే విధానాన్ని పరిశీలించారు. సరదాగా కొద్దిసేపు గరిటె తిప్పారు. ఇటీవల బిడ్డకు జన్మనిచ్చిన వెంకమ్మ కుమార్తెతో మాట్లాడి తల్లీబిడ్డ బాగోగుల గురించి ఆరా తీశారు. వెంకమ్మ చేపల కూర సిద్ధం చేయడంతో వారి ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ఈ సందర్భంగా సీఎం స్వయంగా తన చేతులతో వారికి చేపల పులుసును వడ్డించారు. అనంతరం వారితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రూప్ ఫోటో దిగారు. తమ ఇంటికి వచ్చిన ముఖ్యమంత్రికి తానంగారి బాబు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు.. ఏడాదిలో రెండోసారి

**న్యూఢిల్లీ:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం-2026లో పాల్గొనేందుకు పుతిన్ భారతదేశం వస్తున్నా రని రష్యా ప్రభుత్వ ప్రధాన కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి యూరి ఉషకోవ్ మంగళవారంనాడు తెలిపారు. ఏడాది వ్యవధిలోనే పుతిన్ భారతదేశంలో పర్యటించనుండటం ఇది రెండోసారి అవుతుంది. 2025 డిసెంబర్‌లో ఆయన న్యూఢిల్లీలో పర్యటించారు. 23వ ఇండియా-రష్యా వార్షిక సదస్సులో పాల్గొన్నారు. పుతిన్ పర్యటనతో ఇరుదేశాల రక్షణ, వాణిజ్యం, ఇంధన రంగాల బంధాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారు. చివరిసారిగా బ్రిక్స్ నేతలు బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో గత ఏడాది జూలైలో జరిగిన 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. భారతదేశం ఈ ఏడాది బ్రిక్స్ కూటమి అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తోంది. ఈ నెల ప్రారంభంలో రష్యా విదేశాంగ మంత్రి సర్జే లావ్రోవ్ భారతదేశంలో పర్యటించారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కీలక చర్చలు జరిపారు. ప్రపంచ వేదికపై గ్లోబల్ సౌత్ వాణిని బలోపేతం చేయడానికి బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికాతో కూడిన అంతర్జాతీయ కూటమిగా బ్రిక్స్ ఏర్పాటైంది. కూటమి విస్తరణలో భాగంగా ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ కూడా చేరాయి. దీంతో మొత్తం సభ్యుల సంఖ్య 11కు చేరింది.




# స్విచ్‌లు నొక్కితే సీఎం కాలేరు.. జగన్‌పై షర్మిల సెటైర్లు

**విజయవాడ, (రాజధాని వార్తలు):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. మంగళవారం విజయవాడ వేదికగా షర్మిల మీడియాతో మాట్లాడారు. నేటికి వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ప్రజలకు అపారమైన అభిమానం, ప్రేమ ఉన్నాయని వ్యాఖ్యానించారు. భూతద్దం పెట్టి వెతికినా వైఎస్‌లాంటి వారు పుట్టరని చెప్పుకొచ్చారు.

**స్విచ్‌లు నొక్కడం తప్ప చేసిందేమీ లేదు..**

వైఎస్ పేరు చెప్పుకుని జగన్ ఒక్క ఛాన్స్ అంటూ పాదయాత్ర చేశారని షర్మిల అన్నారు. ఆయన సీఎం అయ్యాక స్విచ్‌లు నొక్కడం తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కేవలం స్విచ్‌లు నొక్కితే మళ్లీ మళ్లీ సీఎంలు అవరనేది కొంతమంది తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ మధ్య నాయకులు సీఎం అవగానే ఎంపీ, ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. వైఎస్సార్ రెండోసారి సీఎం అయ్యాక ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయించారని.. ఈ క్రమంలో రచ్చబండకు వెళ్తుండగా చనిపోయారని ప్రస్తావించారు.

**వైఎస్ ఆశయాలను నాశనం చేశారు..**

తండ్రి ఆశయాలను సాధిస్తామని చెప్పి.. ఓట్లు వేయించుకున్నవారు. ఆ తర్వాత ఆయన ఆశయాలనే నాశనం చేశారని షర్మిల దుయ్యబట్టారు. నిన్న సిగ్గులేకుండా వైసీపీ నేతలు ధర్నాలు చేశారని సెటైర్లు గుప్పించారు. వాళ్ల ప్రభుత్వంలో భారాలు మోపిన విషయాలు మరిచారా..? అని ప్రశ్నించారు. జగన్ సీఎం అయ్యాక కూడా ప్రధాని మోదీ చెప్పినట్లుగా తల ఆడించారని విమర్శించారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు పెట్టుకున్నారని షర్మిల ఎద్దేవా చేశారు.

# 'జన్ జీ' కౌంటర్




మరీ మరీ మండుతాయట
ఈ వారంలో ఎండలు
అయినా తుస్సుమంటాయేమో
అధిక ధరల ముందు ఎండలు

అన్నిటికీ కీలకమైనది
నేడు మనిషికి ఆధారే
దొర్లిన తప్పులను సరి
చేసుకోవడం పెద్ద బేజారే

-కలిమిశ్రీ

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఆస్పత్రులకు భారీగా నిధులు విడుదల




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ఆస్పత్రులకు రూ.919.13 కోట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటన విడుదల చేశారు. బకాయిల చెల్లింపుల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో నిధులు విడుదల చేసినట్లు వివరించారు. 785 ప్రైవేట్ ఆస్పత్రులు బిల్ డిస్కౌంటింగ్‌కు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఆస్పత్రుల ఖాతాలకు ఇప్పటికే రూ. 919.13 కోట్ల జమ చేశామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ట్రస్టు - ఆస్పత్రులు - పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ మధ్య ఒప్పందాలు జరిగాయని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేట్ ఆస్పత్రులకు మొత్తం రూ.5,556 కోట్లు చెల్లించామని తెలిపారు. అదనంగా మరో రూ.919.13 కోట్లు విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య సేవల బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# భారత్-ఇటలీ : ఇండో-మధ్యధరా ప్రాంతం కోసం వ్యూహాత్మక భాగస్వామ్యం

## - భారత్-ఇటలీ ప్రధాన మంత్రులు నరేంద్ర మోదీ, జార్జియా మెలోనీ







భారత్-ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు నేడొక కీలక మలుపులో నిలిచాయి. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, భవిష్యత్తుపై సంయుక్త ఆశావహ దృక్పథం ప్రాతిపదికన ఇటీవలి కాలంలో అసాధారణ వేగంతో విస్తరిస్తూ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా రూపాంతరం చెందాయి. ముఖ్యంగా అంతర్జాతీయ వ్యవస్థ ప్రగాఢ మార్పులకు లోనవుతున్న తరుణంలో అత్యున్నత రాజకీయ, సంస్థాగత స్థాయులలో క్రమబద్ధ ఆదానప్రదానాలు రెండు దేశాల భాగస్వామ్యాన్ని నిర్దేశిస్తున్నాయి. అనాదిగా సంక్రమిస్తున్న నాగరికతా జ్ఞానం మేళవింపుతో మా ఆర్థిక చైతన్యం, సామాజిక సృజనాత్మకత ఈ పరిణామానికి కొత్త కోణాన్ని ఆపాదిస్తున్నాయి. ప్రస్తుత 21వ శతాబ్దంలో ఆయా దేశాల ఆవిష్కరణ సామర్థ్యం, ఇంధన మార్పిడి నిర్వహణ, వ్యూహాత్మక సార్వభౌమత్వ బలోపేతం తదితరాలు ప్రజా శ్రేయస్సు, జాతీయ భద్రత వంటి అంశాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ విషయంలో మా ఉమ్మడి అవగాహనను రెండు దేశాల మధ్య సహకారం ప్రస్ఫుటం చేస్తోంది. ఈ దిశగా కొత్త సంకల్పాల సాకారానికి, పరస్పర పూరక బలాల ఏకీకరణ సహా ద్వైపాక్షిక బంధాన్ని మరింత పటిష్ఠంగా, వైవిధ్యభరితంగా తీర్చిదిద్దడంపై మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం. ఇటలీ డిజైన్, తయారీ నైపుణ్యం, అంతర్జాతీయ స్థాయి సూపర్ కంప్యూటర్లతో పారిశ్రామిక కూడలిగా ప్రపంచంలో ఇటలీకి ప్రముఖ స్థానం ఉంది. అదేవిధంగా 100కు పైగా యూనికార్న్ సంస్థలు సహా 2,00,000 అంకుర సంస్థలతో భారత్ శరవేగంగా ఆర్థిక వృద్ధిని సాధిస్తోంది. దీంతోపాటు ఇంజనీరింగ్ ప్రతిభ-విస్తృతి, ఆవిష్కరణ-వ్యవస్థాపనావరణ వ్యవస్థలను కలిగి ఉంది. రెండు దేశాలకుగల ఈ సామర్థ్యాల మధ్య శక్తిమంతమైన సమన్వయ సాధన లక్ష్యాన్ని మేం నిర్దేశించుకున్నాం. ఇది ఓ సాధారణ ఏకీకరణకు పరిమితం కాదు... మా పారిశ్రామిక బలాలను పరస్పరం బలోపేతం చేసుకునే విలువ వ్యవస్థను సంయుక్తంగా సృష్టిస్తుంది. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు ఇనుమడించేందుకు ఐరోపా సమాఖ్య-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) బాటలు వేస్తుంది. రక్షణ-ఏరోస్పేస్, కాలుష్య రహిత సాంకేతికతలు, యంత్రాలు, ఆటోమోటివ్ విడిభాగాలు, రసాయన-ఔషధ, జౌళి, వ్యవసాయ-ఆహార, పర్యాటకం సహా మరిన్ని రంగాలపై 'ఎఫ్‌టీఏ' దృష్టి సారిస్తుంది. తద్వారా 2029 నాటికి ఇటలీ-భారత్ మధ్య నిర్దేశిత 20 బిలియన్ యూరోల వాణిజ్య లక్ష్యాన్ని చేరడంతో సరిపెట్టకుండా దాన్ని అధిగమించాలన్నది మా ఆకాంక్ష. "మేడ్ ఇన్ ఇటలీ" అనేది అంతర్జాతీయంగా అత్యుత్తమ నాణ్యతకు పర్యాయ పదబంధం. ఇప్పుడిది "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమ నిర్దేశిత ఉన్నత నాణ్యత లక్ష్యంతో సహజ సమన్వయం ఏర్పరుచుకుంటుంది. ఈ నేపథ్యంలో భారత్ కోసం ఉత్పాదన దిశగా ఇటలీ వ్యాపార సంస్థలలో ఆసక్తి పెరుగుతోంది. మరోవైపు ఇటలీలో భారత పరిశ్రమల సంఖ్య కూడా పెరగడం (ప్రస్తుతం రెండువైపులా వీటి సంఖ్య 1000కి పైగానే) మా సరఫరా వ్యవస్థల ఏకీకరణను బలోపేతం చేసే సానుకూల సంకేతం. మా భాగస్వామ్యానికి సాంకేతిక ఆవిష్కరణలే పునాది. కృత్రిమ మేధ, (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, అత్యాధునిక తయారీ, కీలక ఖనిజాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో నేటి పురోగమన వేగం రాబోయే దశాబ్దాల్లో అసాధారణ పరిధిగల సాంకేతిక విప్లవంగా రూపుదిద్దుకోగలదు. ఈ క్రమంలో చైతన్యవంతమైన భారత ఆవిష్కరణావరణ వ్యవస్థ, అత్యంత నైపుణ్యంగల వృత్తి నిపుణుల వనరులు, ఇటలీకిగల అత్యధునాతన పారిశ్రామిక సామర్థ్యం మేళవింపుతో పైన పేర్కొన్న రంగాలన్నిటా మా సహకారం సహజ సిద్ధమైనదిగా, వ్యూహాత్మకంగా రూపొందుతుంది. రెండు దేశాల్లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యం ఈ పరిణామశీలతకు ఇతోధికంగా తోడ్పడుతుంది. ఇక భారత సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఇప్పటికే అనేక దేశాల్లో... ముఖ్యంగా వర్ధమాన ఆర్థిక వ్యవస్థలలో సానుకూల స్పందన లభిస్తోంది. కృత్రిమ మేధ రంగం.. మా రెండు దేశాలతోపాటు ముఖ్యంగా.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇప్పటికే తనదైన ముద్ర వేసింది. ఈ ఆధునిక సాంకేతికత పురోగమనం బాధ్యతాయుతంగా, మానవాళి కేంద్రకంగా కొనసాగేలా చూడటంలో భారత్, ఇటలీ చాలాకాలం నుంచీ పరస్పర సహకారంతో కృషి చేస్తున్నాయి. ఈ దృక్కోణంతో 'ఏఐ'ని సార్వజనీన ప్రగతికి.. ప్రత్యేకించి వర్ధమాన దేశాలకు ఒక శక్తిమంతమైన సాధనంగా మేం పరిగణిస్తున్నాం. ప్రస్తుతం అందుబాటులోగల బహుభాషా సాంకేతికతల మధ్య వ్యత్యాసాలు మరింత పెరగకుండా చూడటమేగాక వాటిని వీలైనంత తగ్గించడానికి ఈ సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలు దోహదం చేయగలవు. సాంకేతికత పరిజ్ఞానాలను మానవాళి కేంద్రకంగా ఉంచేందుకు 'మానవ్' పేరిట భారత్ ఒక దార్శనిక విధానం అనుసరిస్తోంది. అదేవిధంగా మానవతావాద సంప్రదాయంలో పాదుకున్న మానవ-కేంద్రక 'అల్గార్-ఎథిక్స్'ను ప్రోత్సహించడంలో ఇటలీ ముందంజ వేసింది. ఈ రెండు దృక్కోణాలు ప్రాతిపదికగా కృత్రిమ మేధ పరిజ్ఞానం సామాజిక సాధికారతను ఉత్తేజితం చేయాలన్నది మా భాగస్వామ్యం నిర్దేశించుకున్న లక్ష్యం. ఈ దిశగా భారత డిజిటల్ స్థాయిని, ఇటలీ నైతిక-పారిశ్రామిక నైపుణ్యాన్ని మేళవిస్తూ సాంకేతిక పరిజ్ఞానం మానవాళి ఔన్నత్యానికి సేవలందించేలా భరోసా ఇవ్వడమే మా విధానం. డిజిటల్ సహకారం, సామర్థ్య వికాసం, పటిష్ఠ సైబర్ మౌలిక సదుపాయాల కల్పనలో ఉత్తమ విధానాల ఆదానప్రదానం ద్వారా ప్రతి దేశం 'ఏఐ'ని తీర్చిదిద్దుకోవాలన్నది మా నిశ్చితాభిప్రాయం. తదనుగుణంగా ప్రయోజనం పొందగలిగే సార్వత్రిక, విశ్వసనీయ, సమాన అవకాశాలుగల డిజిటల్ ప్రపంచ సృష్టి మా ధ్యేయం. ఇటలీ జి7 అధ్యక్షతకు, న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సత్ఫలితాలకు మూలం ఈ సంయుక్త దృక్పథమే. కృత్రిమ మేధను మానవాళి కోసం. మానవ మేధ సృష్టించిన ఉపకరణంగా మాత్రమే భావించాలి. అంటే- ఆధునిక సాంకేతికత వ్యక్తులకు స్థానభ్రంశం కలిగించదని లేదా వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించదని, ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని లేదా ప్రజాస్వామ్య ప్రక్రియలను తారుమారు చేయదని ప్రస్ఫుటం చేయడమే. ప్రపంచం నానాటికీ పరస్పర సంధానితం అవుతున్న పరిస్థితులలో సరిగ్గా ఈ సమస్యను పరిష్కరించడంపైనే మానవ స్వేచ్ఛను, గౌరవాన్ని పరిరక్షించాలనే మా విధానం ఆధారపడి ఉంటుంది. అంతరిక్ష రంగంలోనూ మా సహకారం కొనసాగుతుంది. అంతరిక్ష పరిశోధన, ఉపగ్రహ సాంకేతికతలలో భారత్ ఇప్పటికే అద్భుత ప్రగతి సాధించింది. ఇప్పుడిక ఇటలీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నైపుణ్యం తోడ్పాటుతో సంయుక్త కార్యక్రమాలు చేపట్టడం సహా భవిష్యత్తరం సాంకేతిక పరిజ్ఞానాల రూపకల్పనకు గణనీయ అవకాశాలు అందివస్తాయి. ప్రపంచ దేశాల శ్రేయస్సుకు భరోసా లభించాలంటే జాతీయ భద్రత-స్థిరత్వం అత్యావశ్యకం. కాబట్టే రక్షణ-భద్రత, వ్యూహాత్మక సాంకేతికతలు వంటి రంగాల్లో సహకార బలోపేతానికి ఇటలీ, భారత్ సంకల్పించాయి. కీలక సముద్ర మార్గాల భద్రతకు భరోసాతోపాటు ఉగ్రవాదం, అంతర్జాతీయ నేర నెట్‌వర్క్‌లు, మాదక ద్రవ్యాల దొంగ రవాణా, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా వంటి ముప్పులను ఎదుర్కొనగల సామర్థ్యాన్ని పటిష్ఠం చేయడంలో ఈ సహకారం దోహదం చేస్తుంది. మా భాగస్వామ్యానికి ఇంధన రంగం మరో మూలస్తంభం. వైవిధ్యభరిత ఇంధన వనరుల దిశగా ప్రపంచ ప్రస్థానంలో ఆవిష్కరణ, పెట్టుబడులు, సహకారం అత్యావశ్యకాలు. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనాల నుంచి హైడ్రోజన్ సాంకేతికతల దాకా.. స్మార్ట్ గ్రిడ్‌ల నుంచి పునరుత్థాన మౌలిక సదుపాయాల వరకూ భారత్-ఇటలీ ఇప్పటికే సహకారం కొనసాగిస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతుల కూడలిగా మారడం కోసం భారత్ కృషి ఫలితంగా మా భాగస్వామ్యానికి అసాధారణ సామర్థ్యం సమకూరుతోంది. పునరుత్పాదక మౌలిక సదుపాయాల కల్పనలో ఇటలీకిగల అత్యాధునిక సాంకేతికతతోపాటు ఐరోపాకు ఇంధన ముఖద్వారంగా దాని వ్యూహాత్మక పాత్రకు ఇది సంపూర్ణంగా తోడ్పడుతుంది. ఈ నేపథ్యంలో భారత్ నేతృత్వాన ఏర్పడిన అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ), విపత్తు పునరుత్థాన మౌలిక సదుపాయాల కూటమి (సీడీఆర్ఐ), అంతర్జాతీయ జీవఇంధన కూటమి (జీబీఏ) వంటి సంకీర్ణ సంస్థల కృషిలో ఇతర దేశాలతోపాటు మా సహకారం కూడా కీలకం. భౌతిక, డిజిటల్, మానవ అనుసంధానమే మా భాగస్వామ్యాన్ని మరింతగా పెనవేసిన సూత్రం. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు కీలక కేంద్రాలైన ఇండో-పసిఫిక్, మధ్యధరా ప్రాంతాల నడిబొడ్డున భారత్, ఇటలీ ఉన్నాయి. కాబట్టి, ఈ ప్రాంతాలను వేర్వేరు పరిధులుగా కాకుండా అంతకంతకూ పరస్పర సంధానితం అవుతున్న ప్రదేశాలుగా పరిగణించాలి. వాస్తవానికి.. హిందూ మహాసముద్రాన్ని ఐరోపాతో ముడిపెట్టే వాణిజ్య, సాంకేతిక, ఇంధన, డేటా సహా సమాలోచనలకు కీలక మార్గమైన భారత-మధ్యధరా ప్రాంతం ఆవిర్భావానికి మా రెండు దేశాలే ప్రత్యక్ష సాక్షులు. సరిగ్గా ఈ పరస్పర సంధాన క్రమంలోనే మన స్నేహబంధం సహజ రీతిలో ఒక ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా పరిఢవిల్లుతూ- రెండు ఖండాలను కలిపి, కొత్త ప్రపంచ గమనానికి రూపుదిద్దుతుంది. ఈ పరిస్థితుల నడుమ ఆధునిక రవాణా, మౌలిక సదుపాయాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లు, ఇంధన వ్యవస్థలు, పటిష్ఠ సరఫరా వ్యవస్థలతో మన ప్రాంతాలను అనుసంధానించడమే లక్ష్యంగా పెట్టుకున్న దార్శనికతకు భారత్-మధ్యప్రాచ్య-ఐరోపా ఆర్థిక కారిడార్ (ఐఎంఈసీ) ఒక ప్రతీక. ఈ దృక్కోణానికి వాస్తవికతను ఆపాదించడంలో ఇతర భాగస్వాములతో సమష్టిగా కృషి చేసేందుకు భారత్, ఇటలీల నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయి. మాకెదురయ్యే ఉమ్మడి సవాళ్ల పరిష్కారంలో రెండు దేశాల మధ్యగల ప్రగాఢ భాగస్వామ్యం, శాశ్వత సాంస్కృతిక సంబంధాలను సద్వినియోగం చేసుకుంటాం.


భారతీయ సంస్కృతి ప్రబోధించే 'ధర్మం' అనే ఉదాత్త భావన మా చర్యలకు మార్గనిర్దేశం చేసే బాధ్యతా స్ఫూర్తిని ఉత్తేజితం చేస్తుంది. ఆ క్రమంలో నేటి పరస్పర సంధాన డిజిటల్ యుగంలోనూ 'వసుధైవ కుటుంబకం' (యావత్ ప్రపంచం ఒకే కుటుంబం) సూత్రం మానవాళి మొత్తాన్నీ ముడివేయడంలో శక్తిమంతంగా పనిచేస్తుంది. పునరుజ్జీవన పథంలో పయనించే ఇటలీ మానవతావాద సంప్రదాయం కూడా ఈ విలువలను సహజంగా ప్రతిబింబిస్తుంది. ప్రపంచంలోని ప్రతి వ్యక్తి గౌరవాన్ని, ప్రజలను-సమాజాలను ఏకం చేసే సంస్కృతికి గల అపార శక్తిని ఇది తేటతెల్లం చేస్తుంది. అందుకే, రెండు దేశాల ప్రజలకు కేంద్ర స్థానమిస్తూ బలమైన, భవిష్యత్ దృక్కోణ సహిత భారత్-ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాది వేయాలని మా సంయుక్త దార్శనికత లక్ష్యనిర్దేశం చేసుకుంది.

# ఏపి సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన "యువ సంగం" బృందం









**అమరావతి, (రాజధాని వార్తలు):** "ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్" కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్ర నుంచి విచ్చేసిన "యువ సంగం" విద్యార్థి బృందం ప్రజారాజధాని అమరావతి- రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయాన్ని సోమవారం సందర్శించింది. ఈ బృందం గ్రౌండ్ ఫ్లోర్‌లోని "అమరావతి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించింది .APCRDA అధికారులు.. రాజధాని అమరావతిని రైతుల భాగస్వామ్యంతో ఏ విధంగా ప్రణాళికాయుతంగా నిర్మిస్తున్నామో AICCCలోని భారీ స్క్రీన్‌పై వివరించారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్, హైకోర్టు, అసెంబ్లీ తదితర నిర్మాణాల గురించి, అలాగే రిజర్వాయర్లు, బ్లూ గ్రీన్ కాన్సెప్ట్‌తో నిర్మిస్తున్న ట్రంక్ ఇన్‌ఫ్రా సదుపాయాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం "యువ సంగం" బృందంతో కమిషనర్ వి.విజయరామరాజు ఐఏఎస్ గారు మాట్లాడారు. ప్రజారాజధాని అమరావతి నిర్మాణంపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రజారాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా APCRDA సమగ్ర ప్రణాళికతో, నూతన సాంకేతిక విధానాలు అమలు చేస్తూ పని చేస్తోందని తెలియజేశారు.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు, రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ మార్గదర్శకత్వంలో రాజధాని పనులు ప్రణాళికాయుతంగా, ప్రపంచస్థాయి మౌలిక వసతులను కల్పించేందుకు అనుగుణంగా జరుగుతున్నా యని కమిషనర్ వివరించారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏపీ వక్ఫ్ బోర్డు రికార్డులు ఏపీకి బదిలీ

**- ఏపీ వక్ఫ్ బోర్డుకు రికార్డుల అప్పగింతలో కీలక అడుగు - పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రికార్డుల సమస్య పరిష్కారం దిశగా అడుగులు - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ జోక్యంతో సానుకూల పరిణామం**

**- రికార్డులతో పాటు బకాయి నిధుల సాధనకు చర్యలు : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్**



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం ఏపీ వక్ఫ్ బోర్డుకు సంబంధించిన కీలక రికార్డులు, ఫైళ్లు, సర్వే ఫారంలు, జిల్లా వారీ గెజెట్లు, బోర్డు తీర్మానాల ప్రతులు మరియు ఇతర ముఖ్య పత్రాలు గత పదేళ్లుగా తెలంగాణ వక్ఫ్ బోర్డు పరిధిలోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. వక్ఫ్ చట్టం--1995 మరియు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విభజన మార్గదర్శకాల ప్రకారం ఏపీకి సంబంధించిన అన్ని రికార్డులు, ఆస్తుల వివరాలు మరియు సంబంధిత నిధులు ఏపీ వక్ఫ్ బోర్డుకు బదిలీ కావాల్సి ఉన్నప్పటికీ, గత కొన్నేళ్లుగా ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. అయితే తాను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ అంశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను తాను స్వయంగా కలిసి ప్రత్యేక దృష్టి సారించినట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు. అదేవిధంగా తెలంగాణ వక్ఫ్ బోర్డు సీఈఓ మరియు ఇతర ఉన్నతాధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, అధికారిక లేఖల ద్వారా ఈ అంశాన్ని ముందుకు తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మైనారిటీస్ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ ప్రత్యేకంగా స్పందించి, సంబంధిత స్థాయిల్లో జోక్యం చేసుకోవడంతో పాటు సమస్య పరిష్కారానికి విశేష సహకారం అందించారని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వారి జోక్యం కారణంగానే ఈ అంశంలో వేగవంతమైన పురోగతి సాధ్యమైందన్నారు. నిరంతర అనుసరణలు, అధికార స్థాయి చర్చలు మరియు పరిపాలనా కృషి ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం చివరకు ఓ మెమో ద్వారా హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు రికార్డు గదిని విడుదల చేసి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ అప్పగించాలని ఆదేశాలు జారీ చేయడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు వద్ద ప్రస్తుతం ఏపీ వక్ఫ్ బోర్డుకు సంబంధించి మొత్తం 2971 ఫైళ్లు, 8 సర్వే కమిషనర్ రిపోర్ట్ పుస్తకాలు, 3 గెజెట్లు ఉన్నాయని తెలిపారు. రికార్డు రూమ్‌ను ఖాళీ చేసి రికార్డులను తెలంగాణ సీఈఓకు అందించిన తర్వాత ఏపీ రికార్డులను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఇప్పటికే ఏపీ వక్ఫ్ బోర్డు తరఫున అధికార బృందాలను పంపించి రికార్డుల గుర్తింపు, ఇన్వెంటరీ మరియు స్వీకరణ ప్రక్రియను వేగవంతం చేసినట్లు చెప్పారు. అదేవిధంగా, ఏపీ వక్ఫ్ బోర్డుకు రావాల్సిన బకాయి నగదు నిల్వలు, డిపాజిట్లు మరియు ఇతర ఆర్థిక బకాయిలు రూ. 55.5 కోట్లు ఉన్నాయని తెలిపారు. ఈ కీలక రికార్డులు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, న్యాయపరమైన కేసుల నిర్వహణ, సర్వే ధృవీకరణ మరియు కేంద్ర ప్రభుత్వ ఉమీద్ పోర్టల్‌లో వివరాల అప్‌లోడ్‌కు అత్యంత అవసరమని పేర్కొన్నారు. రికార్డులతో పాటు ఏపీ వక్ఫ్ బోర్డుకు రావాల్సిన బకాయి నగదు నిల్వలు, డిపాజిట్లు మరియు ఇతర ఆర్థిక అంశాలను కూడా తిరిగి సాధించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు. ఆ బకాయిలను కూడా త్వరలోనే ఏపీ వక్ఫ్ బోర్డుకు తీసుకు వచ్చేందుకు అన్ని స్థాయిల్లో చర్చలు మరియు పరిపాలనా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఏపీకి చెందిన ప్రతి వక్ఫ్ ఆస్తి, ప్రతి రికార్డు, ప్రతి రూపాయి ప్రజల హక్కు అని, వాటిని పూర్తి స్థాయిలో తిరిగి సాధించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తుల రక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, భవిష్యత్ తరాలకు వక్ఫ్ ఆస్తులను భద్రంగా అందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర వక్ఫ్ కౌన్సిల్ మరియు సంబంధిత అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 1.50 కోట్ల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన నూతన భవనాల ప్రారంభం

**- 80 రోజుల్లోనే నిర్మాణ పనులు పూర్తి చేసిన ఆర్‌హెచ్ఐ మేగ్నెసిట సంస్థకు ప్రత్యేక అభినందనలు - ఎంపీ నిధులతో రూ.6 లక్షల ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం - త్వరలో అత్యాధునిక ఎమ్.ఆర్.ఐ స్కాన్ సౌకర్యం ఏర్పాటు చేస్తాం - ఆరోగ్య రంగంలో అనకాపల్లిని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం : అనకాపల్లి ఎంపీ సి.ఎం. రమేష్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**
















**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి జిల్లాలోని ఎన్టీఆర్ జిల్లా వైద్యాలయంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ప్రత్యేక చొరవతో RHI Magnesita India Limited సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన పేషంట్ వెయిటింగ్ హాల్, బేబీ ఫీడింగ్ రూమ్, డి-అడిక్షన్ & రిహాబిలిటేషన్ సెంటర్‌లను సోమవారం ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా 2025-26 సంవత్సరానికి గాను ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన రూ. 6 లక్షల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, RHI Magnesita సంస్థ సీఈవో అభిషేక్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సిఎస్ఆర్ నిధులను జిల్లా అభివృద్ధికి వినియోగిస్తున్నామని తెలిపారు. ఆరు నెలల్లో పూర్తి చేయాల్సిన నిర్మాణ పనులను కేవలం 80 రోజుల్లోనే పూర్తి చేసి సంస్థ కమిట్‌మెంట్‌ను చాటిందని పేర్కొంటూ RHI Magnesita యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్టీఆర్ ఆసుపత్రికి వచ్చే వేలాది మంది రోగులు, వారి సహాయకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎంపీ నిధులతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని తెలిపారు. స్థానిక అవసరాలను గుర్తించి తక్కువ సమయంలోనే దీనిని అందుబాటులోకి తీసుకు వచ్చిన అధికారులను అభినందించారు. ఈ ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కాన్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, దాదాపు రూ.5 నుంచి రూ.6 కోట్ల వ్యయంతో అత్యాధునిక ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయడానికి అవసరమైన నిధులను సమీకరించి త్వరలోనే అందుబాటులోకి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. వివిధ పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులతో ముందుకు వస్తే "మోడ్రన్ అనకాపల్లి" నిర్మాణం సాధ్యమవుతుందని, ఆరోగ్య రంగంలో అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లాలో పరిశ్రమల సిఎస్ఆర్ నిధులను ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రజా అవసరాల అభివృద్ధికి వినియోగించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదుపాయాలు రోగులకు వారి సహాయకులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య రంగాభివృద్ధికి పరిశ్రమలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని అన్నారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు బత్తుల తాతయ్య బాబు, మల్ల సురేంద్ర, ఉమ్మడి విశాఖ మాజీ టీడీపీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వరరావు, RHI Magnesita ప్లాంట్ హెడ్ నాగేశ్వరరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ హైమావతి, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిష్కరించాలి

**- వివరాలను అర్జీదారులకు తెలపాలి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అందిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, తెలుగుగంగ ప్రత్యేక అధికారులు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, ఐటిడిఏ పిఓ శ్రీనివాస రావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్‌లో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని అధికారులకు సూచించారు. ఈ పి టి ఎస్‌ను త్వరితగతిన అప్లోడ్ చేయాలని, అప్లోడ్ చేయని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు మంచినీటి, భోజన వసతులు, ప్రధమ చికిత్స కేంద్రాన్నీ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.

# రాష్ట్రాన్ని మరో శ్రీలంకగా మారుస్తున్న కూటమి ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**




**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టేసి మరో శ్రీలంకను సృష్టిస్తుందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. తమ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశామని గుర్తు చేశారు. అలాగే తమ ప్రభుత్వం 3.3 లక్షల కోట్ల రూపాయల మాత్రమే అప్పు చేసిందన్నారు. కాగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనకే రూ 3,56,455 కోట్ల రూపాయల అప్పుచేసి ప్రజలపై భారం అవుతుందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చే వస్తే సంపదను సృష్టిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. డీజిల్ పెట్రోల్ ధరలు పెరగడంతో ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, సూళ్లూరుపేట మండల వైసీపీ అధ్యక్షులు అనిల్ రెడ్డి, పొదిలి మండల వైసీపీ అధ్యక్షులు పాదర్తి హరినాధ రెడ్డి, నాయకులు జెట్టి వేణు యాదవ్, మునిస్వామి నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి నృత్య పోటీల్లో విజేతలుగా గూడూరు సిస్టర్స్





**గూడూరు, (రాజధాని వార్తలు):** రిథమ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గోవాలోని కర్చోరెమ్ రవీంద్ర భవన్‌లో ఆల్ ఇండియా నేషనల్ విన్నర్ డ్యాన్స్ ఛాంపియన్ షిప్, ఆల్ ఇండియా నేషనల్ డాన్స్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది.

ఈ ఫెస్టివల్‌లో గూడూరుకు చెందిన అక్క చెల్లెళ్లకు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించడం విశేషం. సుహర్షిణికి ప్రథమ స్థానం, ప్రజ్ఞ ద్వితీయ స్థానాలు లభించినట్లు నృత్య గురువు, శ్రీ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం వ్యవస్థాపకులు పిండి మల్లిక-వెంకయ్యులు తెలిపారు. కర్చోరెమ్ శాసన సభ్యులు నీలేశ్ కాబరల్, సౌత్ గోవా జిల్లా పరిషత్ చైర్మన్ సిద్ధార్ద్, మాజీ ఛైర్పర్సన్ అనితలు ముఖ్య అతిథిలుగా హాజరై వారికి బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు.

అనంతరం కార్యక్రమ నిర్వాహకులు కోనేటి నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా నృత్య గురువును ఘనంగా సన్మానించారు. విజేతలుగా నిలిచిన ఇరువురు అక్కా, చెల్లెళ్ళకు పలువురు అభినందనలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న బహుజన యూత్ ఫోర్స్



**కోట, (రాజధాని వార్తలు):** ఇటీవల నూతనంగా స్థాపించబడిన బహుజన యూత్ ఫోర్స్ సంస్థ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవత్వానికి ప్రతీకగా పేరు పొందుతుంది. ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన చిల్లకూరు మండలం రెట్టపల్లి గ్రామానికి చెందిన మందా పెంచలయ్య కుటుంబంలో ముగ్గురికి అనారోగ్య పరిస్థితులు బాగాలేక మంచానికే పరిమితం అయి పూట గడవక ఇబ్బందులు పడుతున్నారనే వార్తకు బహుజన యూత్ ఫోర్స్ నాయకులు ఎట్టికేలకు స్పందించి దాతల సహకారంతో న్యాయవాది పి.వి.రమణయ్య బహుజన యూత్ ఫోర్సు గౌరవ సలహాదారులు ఐ.వి.రమణయ్య, దాసరి సుందరం చేతుల మీదుగా ఆ కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మరియు నిత్యవసర సరుకులు పండ్లను అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బహుజన యూత్ ఫోర్స్ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సిద్దాంతాలతో బహుజన యూత్ ఫోర్స్ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలతో నిరుపేదలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. మందా పెంచలయ్య కుటుంబానికి ఎవరైనా సహాయం చేయటానికి మానవత్వంతో ముందుకు రావాలని కోరారు. అధికారులు, నాయకులు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆపదలో ఆదుకున్న బహుజన యూత్ ఫోర్స్ నాయకులకు దాతలకు మంద పెంచలయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ బిన్ సువడుగల్ సంస్థ డైరెక్టర్ భూపతి మోహన్ సాయి, బహుజన యూత్ ఫోర్స్ నాయకులు శ్రీరామ్ శివప్రసాద్, పనబాక హేమంత్, దాసరి అశోక్ కాంబ్లే, దేవా బేకరీస్ అధినేత దేవా తుపిలి వినోద్, పల్లం రాజశేఖర్, తుపిలి రేవంత్, తుపిలి నిరంజన్, మీడియా మిత్రులు స్వరూప్, మునిరాజా, చెన్నకేశవులు, బహుజన యువత పాల్గొన్నారు.

# పురుష ట్రైలర్.. సమ్మర్‌లో సరైన సినిమాలా ఉందే..




ఇటీవల కాలంలో కుటుంబ కథా చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పుడు అలాంటి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది పురుష:. కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు నిర్మించిన ఆ చిత్రానికి వీరు వులవల దర్శకత్వం వహించారు. పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయమవుతున్న ఆ సినిమాలో సప్తగిరి, వెన్నెల కిషోర్, కసిరెడ్డి రాజ్‌కుమార్, రాయంచ కొక్కుర, హాసిని సుధీర్, అనంత్ శ్రీరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మే 22న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. రీసెంట్‌గా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ట్రైలర్ ఎంటర్టైనింగ్‌గా సాగింది. 'బ్రహ్మచారి భర్తగా మారాలని నిర్ణయించుకున్న తర్వాత జీవితం యుద్ధభూమిలా మారుతుంది' అంటూ వెన్నెల కిషోర్ చెప్పే డైలాగ్‌తో ట్రైలర్ మొదలవుతుంది. పెళ్లి తర్వాత భర్తలు ఎదుర్కొనే పరిస్థితులు సరదాగా చూపించిన తీరు ఆకట్టుకునేలా ఉంది. ముగ్గురు ప్రధాన పాత్రల జీవితాల్లో పెళ్లి తర్వాత వచ్చిన మార్పులు, భార్యాభర్తల మధ్య జరిగే గొడవలు, వాటి వల్ల వచ్చే సమస్యలను ఫన్నీగా ప్రజెంట్ చేశారు. ఇంట్లో శాంతి లేక కోర్టు వరకు వెళ్లే పరిస్థితులు హైలెట్‌గా నిలిచాయి. అయితే సినిమా కేవలం కామెడీతోనే కాకుండా ఎమోషన్స్‌తో కూడా నడవబోతున్నట్టు ట్రైలర్‌లో స్పష్టమైంది. 'ప్రేమ ఉన్న చోట నిజాయితీ ఉంటుంది' అనే డైలాగ్‌తో కథలో ఎమోషనల్ యాంగిల్ చూపించారు. 'ఎప్పుడూ నన్ను వెతుక్కుంటూ వచ్చే ప్రేమ.. ఇప్పుడు నన్ను ఒంటరిగా వదిలి వెళ్లిపోతోంది' వంటి డైలాగ్స్ ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచుతున్నాయి. దర్శకుడు వీరు వులవల వినోదాత్మకంగా తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. భార్యాభర్తల మధ్య జరిగే చిన్న చిన్న సంఘటనలు కామెడీగా చూపిస్తూనే, కుటుంబ బంధాలు విలువను చెప్పే ప్రయత్నం చేసినట్లు కనిపిస్తోంది.

ట్రైలర్ చివర్లో కనిపించే సూపర్ హీరో తరహా ఎలిమెంట్ మరింత క్యూరియాసిటీ పెంచింది. హీరోగా పరిచయం అవుతున్న పవన్ కళ్యాణ్ బత్తుల ట్రైలర్‌లో కాన్ఫిడెంట్‌గా కనిపించారు. స్క్రీన్ ప్రెజెన్స్, డైలాగ్ డెలివరీతో ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. మరోవైపు సప్తగిరి, వెన్నెల కిషోర్, కసిరెడ్డి రాజ్‌కుమార్ కామెడీ ట్రాక్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచేలా కనిపిస్తోంది. రాయంచ కొక్కుర, విషిక, హాసిని సుధీర్ పాత్రలు కూడా కథలో ప్రాధాన్యత కలిగినట్లుగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. అనంత్ శ్రీరామ్ లాయర్ పాత్రలో కనిపించడం విశేషం. సాంకేతికంగా సినిమా మంచి స్థాయిలో తెరకెక్కినట్టు ట్రైలర్ స్పష్టం చేసింది. సినిమాటోగ్రాఫర్ సతీష్ ముత్యాల విజువల్స్ ను కలర్ ఫుల్‌గా చూపించారు. శ్రవణ్ భరద్వాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు మంచి ఎనర్జీ తీసు మొత్తంగా చూస్తే పురుష: సినిమా ఫ్యామిలీ ఆడియన్స్, యూత్, మాస్ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన పూర్తి స్థాయి ఎంటర్టైనర్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ప్రేక్షకులు లైట్ హార్టెడ్ సినిమాలకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న వేళ ఆ చిత్రం సరైన సమయంలో వస్తుందని చెప్పాలి. సమ్మర్ సీజన్‌లో నవ్వులు పంచే ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా పురుష ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

# అప్పుడు చిరు శ్రీదేవి.. ఇప్పుడు చరణ్ జాన్వీ




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న పాన్ ఇండియా స్పోర్ట్స్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఆ సినిమా ట్రైలర్ తాజాగా ముంబైలో జరిగిన ప్రత్యేక ఈవెంట్‌లో విడుదలైంది. ట్రైలర్ రిలీజ్ అయిన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మరింత హైప్ తీసుకొచ్చింది. ముంబైలో గ్రాండ్‌గా నిర్వహించిన ట్రైలర్ టేకోవర్ ఈవెంట్‌కు చరణ్, జాన్వీ, బుచ్చిబాబు సాన, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, నిర్మాత సతీష్, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, నటుడు దివ్యేందు శర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ చరణ్.. పెద్ది సినిమా తమ జీవితాల్లో స్పెషల్ గా నిలిచిపోతుందని అన్నారు. "సినిమా కోసం మేమంతా రెండేళ్లుగా కష్టపడుతున్నాం. కానీ బుచ్చిబాబు మాత్రం ఐదేళ్లుగా కథతోనే జీవిస్తున్నాడు. రెహమాన్ సర్‌ను ఆ ప్రాజెక్టులోకి తీసుకు వచ్చినందుకు బుచ్చిబాబుకు థ్యాంక్స్" అని తెలిపారు. ప్రతి సినిమాకు కొన్ని పిల్లర్స్ ఉంటాయని, కానీ పెద్దికి రెహమాన్ సర్ మెయిన్ పిల్లర్ అని చరణ్ పేర్కొన్నారు. జాన్వీ కపూర్ గురించి మాట్లాడుతూ.. "ఆమె చాలా డెడికేటెడ్ ఆర్టిస్ట్. 85 రోజుల పాటు నాన్ స్టాప్ షూటింగ్ చేశాం. ఒక పాటలో నాకంటే బాగా డ్యాన్స్ చేసింది. చాలా సైలెంట్‌గా ఉండి ప్రతి విషయాన్ని నేర్చుకుంటుంది" అని ప్రశంసించారు. అలాగే తన తండ్రి చిరంజీవి, జాన్వీ తల్లి శ్రీదేవి గతంలో కలిసి నటించిన విషయాన్ని గుర్తు చేశారు. "మా నాన్న, శ్రీదేవి గారు కలిసి ఎన్నో సినిమాల్లో నటించారు. ఇప్పుడు చరణ్– జాన్వీ నటిస్తున్నాం. ఇది మా కుటుంబానికి, అభిమానులకు ఒక నాస్టాల్జిక్ ఫీలింగ్. మా పెయిర్ ప్రేక్షకులను నిరాశపరచదు" అని చరణ్ అన్నారు. సినిమాలో తన పాత్ర కోసం ఎంత కష్టపడ్డారో కూడా ఆయన వివరించారు. "సినిమాలో దాదాపు 30 రోజుల పాటు కుస్తీ సన్నివేశాలు షూట్ చేశాం. ఆ సన్నివేశాల కోసం నిజమైన కుస్తీ క్రీడాకారులనే తీసుకొచ్చారు. వాళ్లు నిజంగానే ఫైట్ చేయడంతో చాలా గాయాలు అయ్యాయి. ఫిజికల్‌గా ఇది నా కెరీర్‌లో చాలా ఛాలెంజింగ్ మూవీ" అని తెలిపారు. హిందీ చిత్రాలు సుల్తాన్, దంగల్ తనకు ప్రేరణగా నిలిచాయని చెప్పారు. "సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్ కుస్తీ నేపథ్యంలో చేసిన సినిమాలు చూసి చాలా ఇన్స్పైర్ అయ్యాను. బాడీ ట్రాన్స్ఫర్మేషన్ కోసం ఎంతో కష్టపడ్డాను. కథ విన్న వెంటనే ఫిజికల్‌గా కఠినమైన సినిమా అని అర్థమైంది. అయినా వెంటనే ఓకే చెప్పాను" అని అన్నారు. "నా కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమాల్లో ఇది ఒకటి. ఇలాంటి కథలు ప్రతి హీరోకి రావు. మా నాన్న కూడా ఈ సినిమా వదులుకోవద్దని చెప్పారు. మగధీర, రంగస్థలం, ఆర్ఆర్ఆర్ తర్వాత నా లైబ్రరీలో నిలిచిపోయే మరో సినిమా పెద్ది అవుతుంది" అని రామ్ చరణ్ తెలిపారు.

# వింటేజ్ రొమాంటిక్ లుక్.. ముద్దొచ్చేస్తున్న మానస



చీరకట్టులో కూడా సాంప్రదాయంగా కనిపించి అభిమానులను అలరిస్తున్న నేటితరం హీరోయిన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా కొంతమంది హీరోయిన్లు సోషల్ మీడియా వేదికగా ఫోటోలు పంచుకున్నప్పటికీ.. అందులో చాలా పద్ధతిగా చీర కట్టి నిండుగా చందమామలా కనిపించి, ఫాలోవర్స్‌ను పెంచుకుంటున్నారు. అలాంటి వారిలో మానస వారణాసి కూడా ఒకరు. అందానికి అందం.. అందుకు తగ్గట్టు అభినయం ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్న మానస మరొకసారి మరో ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఆకట్టుకుంది. క్రీమ్ కలర్ ప్రింటెడ్ శారీ కట్టుకున్న ఈమె దీనికి ఆపోజిట్ రెడ్ కలర్ బ్లౌజ్ ధరించింది. మెరూన్ రెడ్ స్టోన్స్ పొదిగిన చెవి దిద్దులను ధరించిన ఈమె చేతికి డైమండ్ గాజులను తొడిగింది. ఇక నెక్ పీస్‌ను బోసిగా ఉంచి.. ముఖానికి పర్ఫెక్ట్ మేకప్ అద్దుకొని తన కాటుక కళ్ళతో.. వింటేజ్ రొమాంటిక్ లుక్‌తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. మొత్తానికైతే మానస వారణాసి షేర్ చేసిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అచ్చం మన ఇంటి అమ్మాయిల ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. 1997 మార్చి 27న హైదరాబాదులో జన్మించింది. ఈమె తండ్రి ఉద్యోగ రీత్యా మలేషియాకు వెళ్ళిన ఈమె.. 2012లో జిఐఐఎస్ మలేషియా క్యాంపస్ నుండి గ్రేడ్ 10 పూర్తి చేసింది. మళ్ళీ హైదరాబాద్‌కి వచ్చి ఎఫ్ఐఐటి జేఈఈ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఈమె.. వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ చదువును పూర్తి చేసి, ఫ్యాక్ట్ సెట్‌లో ఫైనాన్షియల్ ఇన్ఫర్మేషన్ ఎక్స్చేంజ్ విశ్లేషకురాలిగా కూడా పనిచేసింది. 2019లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ పోటీల్లో పాల్గొని టాప్ 3 ఫైనలిస్టులో ఒకరిగా నిలిచిన ఈమె.. 2020లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ టైటిల్ కోసం ఆడిషన్ చేసి విజేతగా నిలిచింది. 2020 మిస్ ఇండియా పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది కూడా... ఇక ఇలా ఎన్నో అందాల పోటీలలో పాల్గొని పలు కిరీటాలను కూడా దక్కించుకుంది మానస.ఇక అలా పలు కార్యక్రమాలలో పాల్గొన్న మానస 2024లో దేవకి నందన వాసదేవా సినిమాతో హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే క్యూట్ ఎక్స్ప్రెషన్‌తో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. ఈ ఏడాది సంతోష్ శోభన్ హీరోగా వచ్చిన కపుల్ ఫ్రెండ్లీ సినిమాతో కుర్ర కారుకి ఫేవరెట్ హీరోయిన్గా మారిపోయింది. ఈ సినిమాలో తన పాత్రతో ఊహించని పాపులారిటీ దక్కించుకుంది. ఇక మళ్ళీ సంతోష్ శోభన్ తో కలిసి మరో సినిమా చేస్తోంది. అది కూడా రొమాంటిక్ లవ్ కామెడీ బ్యాక్ గ్రౌండ్‌లో రాబోతున్నట్లు సమాచారం. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఇలా సాంప్రదాయంగా ఆకట్టుకుంటూ అందరిని అలరిస్తోంది ఈ ముద్దుగుమ్మ.

# కీర్తి సురేష్ డైట్ మ్యాజిక్.. 10 కేజీలు తగ్గడం వెనుక సీక్రెట్



సౌత్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ మహానటి సినిమాతో జాతీయ అవార్డు గెలుచుకుంది. అలాంటి ఈమె తన ఫిట్‌నెస్ మరియు బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్‌పై సంచలన విషయాలను పంచుకున్నారు. గత కొంతకాలంగా ఆమె బరువు తగ్గడంపై సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు, సర్జరీలంటూ ట్రోల్స్ వస్తున్న నేపథ్యంలో, వాటన్నిటికీ కీర్తి సురేష్ గట్టిగా సమాధానమిచ్చారు. తాను 9 నెలల్లో ఏకంగా 10 కేజీల బరువు ఎలా తగ్గిందో, ఆ డైట్ మ్యాజిక్ సీక్రెట్ ఏంటో ఆమె సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది. కీర్తి సురేష్ కెరీర్‌ను మలుపు తిప్పిన చిత్రం మహానటి. ఆ సినిమా తర్వాత దొరికిన ఒక చిన్న బ్రేక్‌లో ఆమె తన ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై గట్టిగా ఫోకస్ పెట్టాలని నిర్ణయించుకున్నారు. అప్పటివరకు వ్యాయామం అంటే పెద్దగా ఇష్టం లేని కీర్తి.. ఆ సమయంలో కఠినమైన వర్కౌట్‌లు, డైట్ ప్లాన్స్‌తో సరికొత్త ప్రయోగాలు చేయడం మొదలుపెట్టారు. అలా తన ఫిట్‌నెస్ జర్నీలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు.

**10 కేజీలు తగ్గించిన డైట్ మ్యాజిక్:**

తాను బరువు తగ్గడం వెనుక ఎటువంటి సర్జరీలు లేవని, అంతా సహజంగానే జరిగిందని కీర్తి క్లారిటీ ఇచ్చారు. ఈ ట్రాన్స్‌ఫార్మేషన్ కోసం ఆమె హై-ప్రోటీన్, లో-కార్బ్ డైట్‌ను పక్కాగా ఫాలో అయ్యారు. అంటే కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారాన్ని తగ్గించి, ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకున్నారు. ఇక దీనితో పాటు హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ మరియు కార్డియో వర్కౌట్‌లు చేస్తూ కేవలం 9 నెలల్లోనే 10 కేజీల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు.

**సర్జరీ పుకార్లపై కీర్తి ఎమోషనల్:**

కష్టపడి బరువు తగ్గితే జనాలు అభినందించాల్సింది పోయి, రకరకాల పుకార్లతో తనను చాలా బాధించారని కీర్తి ఆవేదన వ్యక్తం చేశారు. "నేను కొంచెం బొద్దుగా ఉన్నప్పుడు లావుగా ఉన్నానన్నారు.. సన్నబడిన తర్వాతేమో బలహీనంగా ఉన్నానంటూ, సర్జరీలు చేయించుకుందని ప్రచారం చేశారు. ఇక నా ముఖాన్ని, శరీరాన్ని నేను ఎప్పుడూ ఒకేలా నాచురల్‌గా ఉంచుకోవడానికే ఇష్టపడతాను. జనాలు ఒకరు సన్నగా ఉంటే లావుగా అవ్వమంటారు, లావుగా ఉంటే సన్నబడమంటారు" అంటూ బాడీ షేమింగ్ చేసేవారిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు.

**యోగా మరియు స్ట్రెంత్ ట్రైనింగ్ బ్యాలెన్స్:**

ఒకప్పుడు వర్కౌట్‌లను అస్సలు ఇష్టపడని కీర్తి సురేష్, ఇప్పుడు వాటిని తన లైఫ్‌లో ఒక ముఖ్య భాగం చేసుకున్నారు. ప్రస్తుతం తాను స్ట్రెంత్ ట్రైనింగ్ మరియు యోగా రెండింటినీ సమానంగా బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.



# ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా గిరిజా ప్రసన్న

**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ విజయనగరం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా సముద్రాల గిరిజా ప్రసన్న ఎంపికయ్యారు. గతంలో వాసవి క్లబ్ మహిళ విభాగం అధ్యక్షురాలుగా, విజయనగరం కంటోన్మెంట్ ఆర్యవైశ్య సేవా సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఆమె సేవలు అందించారు. 23 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ గత ఏడాది ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజమండ్రిలో జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డు తీసుకున్నారు. ఈ ఏడాది మార్చిలో హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఉత్తమ మహిళ పురస్కారాన్ని స్వీకరించారు. గతంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మిసెస్ విజయనగరం పోటీల్లో కూడా విజేతగా నిలిచారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలి

## - దేశంలో అన్ని రాష్ట్రాల కంటే పెట్రోల్ ధర ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ - పెట్రోల్‌పై అదనంగా రాష్ట్ర ప్రజల నుంచి సంవత్సరానికి రూ. 3,600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుంది : మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య డిమాండ్ చేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో గజపతినగరంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. తొలుత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి జాతీయ రహదారి, సిమెంట్ రోడ్, బజార్ వీధుల మీదగా స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ అప్పలరాజుకు మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, పలువురు నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సమయంలో, ధరలు పెంచేస్తున్నారని గగ్గోలు పెట్టిన చంద్రబాబు, తాము అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచబోమని హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలో లేనప్పుడు మరోలా వ్యవహరించడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని బొత్స అన్నారు. అధికారం కోసం ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసగించడంలో చంద్రబాబు దిట్టన్నారు. తెలంగాణ, తమిళనాడులో లీటర్ పెట్రోల్ 103 రూపాయలు ఉండగా, మన రాష్ట్రంలో 113 రూపాయలకు ఎందుకు పెంచారన్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రజల నుంచి 3,600 కోట్లు ఏడాదికి దోచుకుంటున్నారని విమర్శించారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల సామాన్యులపై ఆర్థిక భారం పడుతుందని, నిత్యవసర సరుకులు, కూరగాయలు ధరలు భారీగా పెరుగుతాయి అని ఆయన అన్నారు. ప్రభుత్వము తక్షణమే పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో తమ పార్టీ ప్రజల తరఫున పోరాటాలు మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. అలాగే ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి



శ్రీనివాస్‌పై పైన మాజీ ఎమ్మెల్యే అప్పల నర్సయ్య విమర్శలు చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని అప్పల నరసయ్య విమర్శించారు. అవాస్తవాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం మంత్రి చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మద్యం షాపులలో రేట్లు పెంచిన, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎందుకు మౌనం వహిస్తున్నారని బొత్స ప్రశ్నించారు. ఈ అదనపు వసూళ్లన్నీ మంత్రి జేబులోకి వెళ్తున్నాయనీ మాజీ ఎమ్మెల్యే బొత్స ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్, జడ్పిటిసిలు గార తౌడు, రౌతు రాజేశ్వరి, వర్రీ నరసింహమూర్తి, ఎంపిపి చల్ల చల్లమనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పల్లి సంజీవరావు, బొద్దల చిన్నమనాయుడు, రాపాక కృష్ణార్జున, అప్పారావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల కో-ఆర్డినేటర్ బూడి వెంకటరావు, మాజీ సర్పంచులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమిలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

## - పెట్రోల్, డీజిల్ భారంపై మజ్జి శ్రీనివాసరావు, సిరమ్మ ఆగ్రహం

**విజయనగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. భీమిలి హెడ్ క్వార్టర్స్‌లోని నూకాలమ్మ స్టేజ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, ఆయన కుమార్తె సిరమ్మ, నియోజకవర్గ పరిశీలకుడు తైనాల విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ధరలు



తగ్గిస్తామని ప్రగల్భాలు పలికిన చంద్రబాబు, నారా లోకేష్ అధికారంలోకి రాగానే ఆ హామీలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. పెరిగిన ధరల వల్ల రాష్ట్ర ప్రజలపై ఏడాదికి సుమారు రూ.3,391 కోట్ల అదనపు భారం పడుతుందని లెక్కలతో సహా వివరించారు.

# గడువులోగా ప్రజా సమస్యలను పరిష్కరించాలి : ఇంచార్జి కలెక్టర్ సేధు మాధవన్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుంచి అందిన వినతులకు నిర్దేశిత గడువులోపల నాణ్యమైన పరిష్కారం చూపాలని విజయ నగరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ సేధు మాధవన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. సమస్యల సత్వర పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులు మళ్లీ రీ-ఓపెన్ కాకూ దదని, ఒకవేళ ఏదైనా అర్జీ రీ-ఓపెన్ అయితే సంబంధిత అధికారి తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీ క్షించాలని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు నిర్వ హించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలకు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 188 వినతులు నమోదు కాగా.. అందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 72 అర్జీలు వచ్చాయి. అలాగే జిల్లా పంచాయతీ విభాగానికి 26, డీఆర్డీఏకు 19, మున్సిపాలిటీలకు 11, వైద్య ఆరోగ్య శాఖకు 6, విద్యాశాఖకు 5, స్వర్ణ వార్డు-సచివాలయాలకు 3, ఏపీఈపీడీసీఎల్‌కు 2, గృహ నిర్మాణ శాఖకు 1 చొప్పున వినతులు రాగా.. ఇతర శాఖలకు సంబం ధించి మరో 43 అర్జీలు నమోదయ్యాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) సిహెచ్. సత్తిబాబుతో పాటు పలువురు డిప్యూటీ కలెక్టర్లు పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్‌లో ఆర్డీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరై అర్జీలను స్వీకరించారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత : డి ఆర్ వో సి. హెచ్. సత్తిబాబు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వివిధ వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా 22ఏ నిషేధిత జాబితా నుండి తొలగించబడిన భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను ముగ్గురు అర్హులైన రైతులకు డిఆర్వో పంపిణీ చేశారు. తెర్లాం మండలం కగం గ్రామానికి చెందిన జగదీశ్వర్, ఆర్.ఆమదాలవలస సోమరాజుపేట గ్రామానికి చెందిన బూడి అప్పమ్మ, కొత్తవలస మండలం బలిఘట్టం గ్రామానికి చెందిన పిల్లా చంద్రరావులకు ఆయన పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, రెవెన్యూ శాఖ అధికారులు ప్రజల సమస్య



లను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. భూ రికార్డుల పరిరక్షణ, పారదర్శకమైన సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం అడుగులు

## - వేసవిలో నీటిఎద్దడి తీర్చేందుకై రూ. 14 లక్షలు మంజూరు

## - ప్రజా వినతులకు స్పందించి వెంటనే తగు పనులకు శ్రీకారం




**అశ్వాపురం, (రాజధాని వార్తలు):** వేసవి దృష్ట్యా నీటి సమస్యలను ఎదుర్కొంటున్న పలు గ్రామాల ప్రజల వినతుల మేరకు అవసర మైనచోట హ్యాండ్ బోర్లు, మోటర్లు ఏర్పాటు చేయుటకై పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పెద్దఎత్తున నిధులు మంజూరు చేయడం, చాలా ఆనందంగా ఉంది. అందులో భాగంగా మండలంలోని చింత్రియాల, రామచంద్రాపురం గ్రామ పంచాయితీలలో నెలకొన్న నీటి సమస్యలను స్థానిక సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తన దృష్టికి తీసుకు రాగా, వెంటనే స్పందిస్తూ, అధికార యంత్రాంగంతో మాట్లాడి నూతన బోర్లకు సంబంధించి సుమారు 14 లక్షల రూపాయలను తక్షణమే మంజూరు చేసి, చింత్రియాల పంచాయితీ పరిధిలోని కట్టంవారిగూడెం, పాత చింతిర్యాల నందు రూ.10 లక్షలు అలాగే రామచంద్రాపురం, సత్యనారాయణపురం నందు రూ.4 లక్షలతో నీటి బోర్లు వేయించి ప్రజా అవసరాలను తీర్చిన ప్రజానాయకుడిగా నిలిచిన ప్రజానేత పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా చేసిన మేలును గుర్తిస్తూ, సంతోషం వ్యక్తంచేస్తూ తమసమస్యలను వెంటనే తీర్చిన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న ఆయా "గ్రామాల ప్రజానీకం పార్టీ యంత్రాంగం" పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోదావరి విపత్తులపై బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

**బూర్గంపాడు, (రాజధాని వార్తలు):** బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో వరదల, ప్రకృతి విపత్తులపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అంకిత్ (ఎంపీడీఓ) జమాలరెడ్డి, (ఏఈ) చారి, బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, మొరం పల్లి బంజర్ సర్పంచ్ బొర్రా సుభద్ర, పోలవరం సర్పంచ్ బొల్లి నిరోషా, కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ, పినపాక పంచాయితీ కార్యదర్శి విజయ్, (ఏ పి ఓ)



పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

## - అక్రమ ఇసుక తవ్వకాలపై రూ. 1,88,000 జరిమానా - అక్రమ రవాణాకు సంబంధించి రూ. 13,43,000 లక్షలు జరిమానా - 79 వాహనాలపై పెనాల్టీలు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఇసుక అక్రమ రవాణా అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అనుమతి లేని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరిపినా, ఇసుకను తరలించినా కఠిన చర్యలు తీసుకోవాల జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ కమిటీ సభ్యులను ఆదేశించారు. అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. కోనసీమ జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణా పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ నిబంధనలకు లోబడి అత్యంత పారదర్శకంగా జరగాలని ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణా మరియు పంపిణీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 5 రీచ్లలో ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయని వీటిలో నాలుగు రీచ్‌లలో సెమీ మెకానేజ్డ్ కాగా తాతపూడి రీచ్ మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో ఐదు రీచ్‌లు రెన్యువల్ చేయాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. వర్షాకాలంలో అవసరాలకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఏడు లక్షల మెట్రిక్ టన్నులు స్టాక్ పాయింట్లలో నిల్వ ఉంచాలని ఆదేశించినప్పటికీ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని 10 లక్షల మెట్రిక్ టన్నులను స్టాక్ పాయింట్లలో నిల్వలు ఉంచనున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్టాక్ పాయింట్లలో 6.65 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ ఉందని తెలిపారు. కపిలే శ్వరపురం కేదార్లంకలో పట్టా భూములలో (డి-కాస్టింగ్) భూములలో ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయన్నారు. రావులపాలెం, ఆలమూరు, పి గన్నవరం, అల్లవరం మండలాలలో అక్రమ ఇసుక మట్టి త్రవ్వకాలు జరుగుతున్నట్లు దినపత్రికలలో కథనాలు వస్తున్నాయని అక్కడ అక్రమ ఇసుక తవ్వకాలను కట్టడి చేయడానికి గనులు, రెవెన్యూ పోలీస్, రవాణా శాఖల అధికారులను మండలాల వారి బృందాలుగా విభజించి వారంలో రెండు రోజులు యాదృచ్ఛికంగా సంయుక్త తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఇటీవల బృందాలు రావులపాలెంలో అక్రమ తవ్వకాలు అక్రమ రవాణాకు సంబంధించి 4 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం గనుల శాఖ మట్టి త్రవ్వకాలకు సంబంధించి ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదన్నారు. ఓవర్ లోడు ఇసుకతో వెళుతున్న వాహనాలపై రవాణా శాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఇసుక లోడుతో వాహనాలు వేగంగా వెళుతున్నాయని వాటి వేగాన్ని నియంత్రించాలని ఆయన ఆదేశించారు. అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉచిత ఇసుక పాలసీలో సొంత నిర్మాణ రంగ అవసరాలకు ట్రాక్టర్లు ఎడ్ల బండ్లపై ఇసుకను ఉచితంగా తరలించుకోవచ్చునని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ త్రవ్వకాలకు సంబంధించి రూ. 1,88,000 మేర జరిమానా విధించినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా సంబంధించి 42,190 క్యూబిక్ మీటర్ల ఇసుకను గుర్తించి రూ.13,43,000 జరిమానా విధించినట్లు అదేవి ధంగా 79 వాహనాలపై పెనాల్టీ విధించినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు సంబంధించి నాలుగు నెలలుగా రూ.66 లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్, వైఖోశీ నైధియాదేవి ప్రసంగిస్తూ జిల్లాలో ఇసుక లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, సామాన్య ప్రజలకు, నిర్మాణ రంగానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.


ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి మమ్మీ, డి సరళావతి, గనులు భూగర్భ శాఖ ఏడి డి అశోక్ కుమార్, డిపిఓ శాంతి లక్ష్మీ, జలవనరుల శాఖ హెడ్ వర్క్స్ ఈఈ జి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ సి బి రాము, పోలీస్ రవాణా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలను ఇస్తున్న గ్రోయిన్ నిర్మాణం

## - రూ.140 కోట్లతో ఓడలరేవు తీర ప్రాంత కోత నివారణకు సరవేగంగా సాగుతున్న గ్రోయిన్‌ల నిర్మాణం - అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ఎమ్మెల్యే ఆనందరావు








**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు వద్ద ఓఎన్జిసి ప్లాంట్ రక్షణ, గ్రామ సముద్రపు కోతను నివారించేందుకు గ్రోయిన్‌లు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. తీర ప్రాంత కోతను అరికట్టే దిశగా ఓడలరేవు వద్ద సుమారు రూ. 140 కోట్లతో 21 గ్రోయిన్‌ల నిర్మాణం 26 ఎకరాల విస్తీర్ణంలో చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రపు కోతను అరికట్టడానికి గ్రోయిన్లు అద్భుతమైన ఫలితాలు ఇస్తుందని అయితే, వీటిని నిర్మించే ముందు సముద్రపు అలల దిశ, ఇసుక ప్రవాహంపై పూర్తిస్థాయి శాస్త్రీయ అధ్యయనం చేయడం జరిగిందన్నారు. సాంప్రదాయక నిర్మాణాలు తీరప్రాంతాన్ని కాపాడుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రెవెన్యూ, అటవీ శాఖలు ఓఎన్జిసి వారి సహకారంతో భూసేకరణ పనులు పూర్తి కాబడి గ్రోయిన్ల నిర్మాణానికి చర్యలు ప్రారంభించామన్నారు. సేకరించిన భూములలో రెవెన్యూ అటవీ భూములు ఉన్నాయన్నారు.గ్రోయిన్లు అనేవి సముద్ర తీరానికి లంబంగా నిర్మించే గట్టి నిర్మాణాలని, పెద్ద పెద్ద రాళ్ల కాంక్రీట్ బ్లాకులు (టెట్రా పాడ్స్)గా నిర్మించడం జరుగుతుందన్నారు. సముద్రపు అలలు తీరానికి వాలుగా తాకినప్పుడు తీరంలోని సముద్ర అలల ద్వారా కొట్టుకుపోయే ఇసుకను గ్రోయిన్లు అడ్డు కుంటాయన్నారు. దీనివల్ల గ్రోయిన్ ఉన్న వైపు ఇసుక పేరుకు పోయి, కొత్తగా బీచ్ ఏర్పడుతుందని లేదా ఉన్న బీచ్ వెడల్పు పెరుగుతుందన్నారు. గ్రోయిన్లు సముద్రపు అలల తీవ్రతను వేగాన్ని తగ్గిస్తాయన్నాయన్నారు. ఫలితంగా అలలు తీరాన్ని బలంగా తాకలేవని తద్వారా కోత తగ్గుతుందన్నారు. తీర ప్రాంతంలో ఇసుక కొట్టుకు పోకుండా ఆపి, పర్యాట కానికి పనికొచ్చేలా బీచ్‌లను స్థిరంగా ఉంచుతాయన్నారు. తీరానికి దగ్గరగా ఉన్న గ్రామాలు, రోడ్లు, మత్స్యకారుల ఇళ్లను సముద్రం ముందుకు చొచ్చుకు రాకుండా కాపాడతాయన్నారు. స్థానిక శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు ప్రసంగిస్తూ సముద్ర తీర ప్రాంతంలో నిర్మించే గ్రోయిన్ వల్ల అలల ప్రభావాన్ని నియంత్రించి తీరం కోతను తగ్గించడానికి తీరాన్ని రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. విశాలమైన బీచ్ ఏర్పడి పర్యాటక అభివృద్ధికి సహాయపడుతుందన్నారు.

అంతేకాకుండా వరదలు మరియు తుఫాన్ల ప్రభావం తగ్గుతుందన్నారు. సముద్ర అలల తీవ్రత కొంతవరకు నియంత్రించబడటం వల్ల తీరప్రాంత నష్టం కూడా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి ఎం వి ప్రసాద రావు, ఓఎన్జిసి ఓడలరేవు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా కడియాల నాగేశ్వర ప్రసాద్ సంస్మరణ సభ







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఏనుగు సుందర్ రామిరెడ్డి రోటరీ క్లబ్‌నందు ఆదివారం కీర్తిశేషులు డాక్టర్ కడియాల నాగేశ్వర ప్రసాద్ సంస్మరణ సభ ఎంతో ఘనంగా జరిగింది. ఈ సభలో వారికి ఎంతో ఆత్మీయులు నిరంతరం చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతి విషయంలోనూ పాలుపంచుకుంటూ నిత్యం ఆయన వెన్నంటి ఉంటూ సోదరుడు జగదీష్ ఈ కార్యక్రమమంతా కూడా దగ్గరుండి వారికి చేయడం ఎంతో గొప్ప విషయం.

అలాగే వారి సోదరుడు కడియాల శ్రీనివాసు మూర్తి డాక్టర్ కుమారుడు యశస్వి సంస్మరణ సభను ప్రారంభిం చారు. ప్రారంభం నుండి వారి యొక్క ప్రస్థానం గురించి వారి ఆలోచనలను కుటుంబ విషయాలను తెలియజేస్తూ వారికి నివాళులు అర్పిస్తూ ప్రారంభించారు చిన్ననాడు వారు తనకు అన్నగా మార్గదర్శిగా ప్రతి విషయంలోనూ సలహాలు ఇస్తూ సలహాలు ఇస్తూ డాక్టర్ విద్యాభ్యాసము వారి ఉద్యోగ పర్వము అలాగే తల్లిదండ్రుల కోసం అండమాన్సు నుంచి నెల్లూరుకు రావడం రామచంద్ర మిషన్ ఆశ్రమంలో మాస్టర్ దాజి వారిని ప్రిషప్టెరూగా నియమించడం ఇలా ఇక్కడ కుటుంబ పరంగా తన వృత్తి అయిన డాక్టర్ పరంగా అలాగే రామచంద్ర మిషన్ ఆశ్రమంలో తన మిగతా సమయాన్ని అంతా కూడా కేటాయించి ఒక ఒక దయగలిగిన ఒక గొప్ప హృదయంతో అటు అభ్యాసులకు అందరికీ మంచి విషయాలను బోధిస్తూ ఈరోజు ఇలా ఈ సభలో మాట్లాడడం జరుగుతూ ఉన్నది అని వారు చెప్పారు. తర్వాత వారి చెల్లెలు కడియాల పద్మారాణి డాక్టర్ భాస్కర్ డాక్టర్ పెంచల్ రెడ్డి డాక్టర్ బలరాం నాయుడు కుమారుడు యశస్వి అలాగే సోదరా అభ్యాసి శ్రీనివాస్ రెడ్డి లెక్చరర్ ప్రేమావతి ప్రిసెప్టెర్ వీరభద్రరావు మొదలైన వారందరూ పాల్గొని వారి వారితో గలిగిన అనుబంధాలను వివరించడం జరిగింది. సోదరీ సోదరా అభ్యాసులందరూ కూడా పాల్గొని వారికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారి సతీమణి డాక్టర్ లలితా రాణి కుమార్తె అల్లుడు మనవరాలులకు ప్రతి ఒక్కరూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆధ్యాత్మికపరమైన మాస్టర్ బాజీ సరళమైన రచన అందమైన రచన మార్గం అనే పుస్తకాలను వచ్చిన ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక మార్గం గురించి సులభంగా తెలుసుకునేందుకు చదువుకునేందుకు అందరికీ పంచడం జరిగింది.

# అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిష్కరించాలి

## - ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం ఉండకూడదు - నిర్దేశిత గడువులోపల సమస్యను పరిష్కరించాలి అంతేకాకుండా వివరాలను అర్జీదారులకు తెలియ పరచాలి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా,జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, తెలుగు గంగ ప్రత్యేక అధికారులు కేశవర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, ఐటిడిఏ పిఓ శ్రీనివాసరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్లు ప్రజల నుండి అధ్యయనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్‌లో వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని ఆయన అధికారులకు సూచించారు. ఈ పి టి ఎస్‌ను త్వరితగతిన అప్లోడ్ చేయాలని అప్లోడ్ చేయని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో చేగు వేరా ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు మంచినీటి వసతి భోజన వసతి మరియు పెద్దమ్మ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానదనందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్స్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# బీహార్ రాష్ట్రం, రాజ్‌గిర్ లోని నలందా విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవంలో ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పి.కె. మిశ్రా ప్రసంగం

## - కొన్ని విశ్వవిద్యాలయాలు కేవలం సంస్థలుగా మాత్రమే ఉంటాయి; కానీ కొన్ని విశ్వవిద్యాలయాలు నాగరికతకు చిహ్నాలుగా నిలుస్తాయి - నలంద అలాంటి వాటిలో ఒకటి : డా.పి.కె.మిశ్రా

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పి.కె.మిశ్రా ఈరోజు బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఉన్న నలందా విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. 14 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 221 మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేస్తూ, వారి విద్యా విజయాలు కఠిన శ్రమ, పట్టుదలపై నిర్మితమయ్యాయని కొనియాడారు. చరిత్రలోనే అత్యంత గొప్ప విద్యా కేంద్రాలలో ఒకటిగా ప్రాచీన నలందా మహావిహారను గుర్తిస్తూ.."కేవలం సంస్థలుగా మిగిలిపోయే విశ్వవిద్యాలయాలు కొన్ని ఉంటాయి. కానీ నాగరికతకు చిహ్నాలుగా నిలిచే విశ్వవిద్యాలయాలు మరికొన్ని ఉంటాయి. నలందా రెండో వర్గానికి చెందినది" అని డాక్టర్ మిశ్రా అన్నారు. ఈ ప్రాంత చారిత్రక, భౌగోళిక ప్రాముఖ్యతను వివరిస్తూ.. జ్ఞానం అనేది ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధంగా ఉండాలని, విభిన్న రంగాలతో ముడిపడి ఉండాలని, మానవాళి శ్రేయస్సు వైపు నడవాలనే నలందా మూలతత్వాన్ని డాక్టర్ మిశ్రా గుర్తుచేశారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన విశ్వవిద్యాలయ సరికొత్త 'నెట్ జీరో' క్యాంపస్‌ను ప్రసంసిస్తూ.. భగవాన్ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన బోధగయను స్మరించుకున్నారు. "నిజానికి భగవాన్ బుద్ధుని బోధనల వల్ల మొత్తం ఆసియా ఖండం ఎంతో ప్రయోజనం పొందింది. ఈ గొప్ప విశ్వవిద్యాలయం నుంచి నేర్చుకున్న విషయాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తాయని నేను ఖచ్చితంగా నమ్ముతున్నాను" అని అన్నారు. ప్రస్తుత ఆధునిక కాలపు సవాళ్లను ప్రస్తావిస్తూ.. 21వ శతాబ్దంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బయోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలలో మానవాళి అపూర్వమైన సాంకేతిక సామర్థ్యాలను కలిగి ఉందని డాక్టర్ మిశ్రా చెప్పారు. ఇదే సమయంలో వాతావరణ మార్పులు, భౌగోళిక రాజకీయ ఘర్షణలు, పెరుగుతున్న సామాజిక విభజనలు వంటి తీవ్రమైన అనిశ్చితులు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. "సాంకేతికత లేదా సమాచారాన్ని పెంచడం మాత్రమే కాకుండా, జ్ఞానాన్ని వివేకం, నైతికత, కరుణ, మానవీయ బాధ్యతలతో ముడిపెట్టడమే మానవాళి ముందున్న అసలైన ప్రశ్న" అని అన్నారు. నలందా విద్యా సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, దాని విభిన్న రంగాల కలయికతో కూడిన విధానాన్ని కొనియాడారు. ఆధునిక కాలంలో





కనిపిస్తున్న మేధోపరమైన స్తబ్ధతకు పరిష్కారంగా 'వాదం' (కఠినమైన చర్చలు, పరిశోధనలు) అలవర్చుకోవాలని సూచించారు. సాంకేతికత మనకు తక్షణ సమాధానాలను ఇవ్వగలదేమో కానీ, అది నైతిక విలువల స్థానాన్ని భర్తీ చేయలేదని, అలాగే మానవ భావోద్వేగాలను, కష్టాలను, గౌరవాన్ని లేదా ఆకాంక్షలను పూర్తిగా అర్థం చేసుకోలేదని తెలిపారు. "సమాచారాన్ని కోల్పోయినప్పుడు నాగరికతలు అంతరించిపోవు, ఆలోచించే సామర్థ్యాన్ని, స్వతంత్ర ఆలోచనా విధానాన్ని కోల్పోయినప్పుడే అవి క్షీణిస్తాయి" అని డాక్టర్ మిశ్రా చెప్పారు. గతంలో వలసపాలన వల్ల జరిగిన చారిత్రక ప్రభావం గురించి మాట్లాడుతూ.. వలసపాలన మన ఆలోచనా విధానాలను మార్చివేసిందని, ఆయుర్వేదం, బౌద్ధ విజ్ఞానశాస్త్రం (ఎపిస్టెమోలజీ), అర్థశాస్త్రం వంటి సమగ్రమైన మన స్వదేశీ సంప్రదాయాలను పక్కన పెట్టేలా చేసిందని వివరించారు. కాబట్టి 21వ శతాబ్దం ఆలోచనా విధానంలో వలసవాద విముక్తి (ఇంటెలెక్చువల్ డీకాలనైజేషన్) పొందే కాలం కావాలని, మన నాగరికతపై ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొంది, మన స్వదేశీ జ్ఞాన వ్యవస్థలను ప్రపంచ వేదికపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. "నలందా విశ్వవిద్యాలయం పునరుద్ధరణ భారతదేశానికి పక్షపాతం లేని సంభాషణలు, బహుళత్వాలపై ఉన్న నమ్మకానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. విద్యను అందరికీ సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి భారత్ చేస్తున్న కృషిని వివరిస్తూ.. జాతీయ విద్యా విధానం ద్వారా బహుముఖ విద్య, బహుభాషా బోధన, భారతీయ జ్ఞాన వ్యవస్థలను అధికారికంగా విద్యా విధానంలో చేర్చడం వంటి ప్రయత్నాలను ప్రస్తావించారు. అలాగే, 'నేషనల్ మిషన్ ఫర్ మాన్యుస్క్రిప్ట్స్', 'ట్రెడిషనల్ నాలెడ్జ్ డిజిటల్ లైబ్రరీ' వంటి దేశీయ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా కోట్ల కొద్దీ ప్రాచీన గ్రంథాలను కాపాడుతున్నట్లు, మన సంప్రదాయ వైద్య విధానాలు అంతర్జాతీయంగా దుర్వినియోగం కాకుండా రక్షిస్తున్నట్లు తెలిపారు. భాషా అడ్డంకులను తొలగించేందుకు స్వదేశీ అనువాదాల కోసం తీసుకొచ్చిన 'భాషిణి' ఏఐ యాప్ గురించి, అంతర్జాతీయ పరిశోధనా పత్రికలను అందరికీ అందుబాటులోకి తెచ్చే 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' వంటి కార్యక్రమాలను కూడా ఆయన వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీవ్రమైన ప్రభావం గురించి మాట్లాడుతూ.. నైతికత, పక్షపాతం, గోప్యత, మానవ ప్రమేయంపై కీలక ప్రశ్నలను లేవనెత్తారు. ప్రస్తుతం ఏఐ మోడల్స్ ఎక్కువగా ఇంగ్లీష్, పాశ్చాత్య దేశాల సమాచారంపైనే శిక్షణ పొందుతున్నాయని, ఇవి ఆసియా, గ్లోబల్ సౌత్ దేశాల వ్యవసాయ, వైద్య లేదా వాతావరణ పరిస్థితులకు సరిపోకపోవచ్చునని హెచ్చరించారు. దీనివల్ల సాంకేతిక నమూనాలకు, స్థానిక పరిస్థితులకు మధ్య ప్రమాదకరమైన వ్యత్యాసం ఏర్పడే అవకాశం ఉందన్నారు. దీనికి సమాధానంగా, మన దేశీయ సాంకేతిక సామర్థ్యాలను, జ్ఞాన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి 'ఇండియా ఏఐ మిషన్' వంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుతం ఆసియా ఖండం ప్రపంచంలోనే ఒక కీలకమైన మలుపులో ఉందని, ఈ ప్రాంతంలోని దేశాల ఆర్థిక వృద్ధి వేగంగా పుంజుకుంటోందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం ఒక ఆశాకిరణంగా మారుతోందని డాక్టర్ మిశ్రా గుర్తించారు. భారతదేశాన్ని తిరిగి ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ జ్ఞాన కేంద్రంగా మార్చాలనే ప్రధానమంత్రి సంకల్పాన్ని గుర్తుచేస్తూ.. ఆర్థిక పోటీతో పాటు పర్యావరణ పరిరక్షణ, సామాజిక సామరస్యం సమపాళ్లలో ఉండే సహజీవన ఆధారిత అభివృద్ధి నమూనాను ఆయన సమర్థించారు. డాక్టర్ మిశ్రా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు, పరిశోధకులకు దిశా నిర్దేశం చేస్తూ.. విద్యార్థులు ఎలాంటి ఎల్లలు లేకుండ పనిచేయాలని సూచించారు. నలందా నేర్పిన నిజమైన పాఠమైన 'విశాల హృదయం' తో అన్ని వైపుల నుండి మంచిని స్వీకరిస్తూ, ప్రపంచ సవాళ్లయిన వాతావరణ మార్పులు వంటి వాటికి అంతకంటే ఎక్కువ పరిష్కారాలను సమాజానికి తిరిగి ఇవ్వాలని కోరారు. తన ముగింపు ఉపన్యాసంలో.. విద్యార్థులు స్వేచ్ఛా పరిశోధనతో కూడిన బహుముఖ నాగరికత వారసత్వాన్ని కలిగి ఉన్నారని, అయితే నైతికత లేని విద్య ప్రమాదకరంగా మారుతుందని గుర్తుచేశారు. జ్ఞానం అనేది వినయాన్ని, దాని ద్వారా యోగ్యతను, సంపదను, మంచి ప్రవర్తనను, తృప్తిని ఇస్తుందని వివరించడానికి 'హితోపదేశం' లోని ఒక చక్కని శ్లోకాన్ని ఉదహరించారు. ప్రాచీన స్నాతకోత్సవ సంప్రదాయాలను గుర్తుచేస్తూ 'తైత్తిరీయ ఉపనిషత్తు' లోని శిక్షావల్లి 11వ అనువాకాన్ని ప్రస్తావించారు. నైతిక జీవితాన్ని గడపడానికి గురువుగారు చెప్పిన సువర్ణ సూత్రాలైన.. సత్యం మాట్లాడటం, ధర్మాన్ని ఆచరించడం, చదువులో ఎప్పుడూ అలసత్వం వహించకపోవడం వంటివి నేటికీ ఎంతో ప్రాముఖ్యమైనవని చెప్పారు. "విద్య అంటే కేవలం జ్ఞానాన్ని లేదా వృత్తిపరమైన నైపుణ్యాన్ని సంపాదించడం మాత్రమే కాదు. అది మంచి నిర్ణయాధికారాన్ని, వ్యక్తిత్వాన్ని, నైతిక బాధ్యతను పెంపొందించడం" అని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో బీహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్, నలందా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సచిన్ చతుర్వేది, విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (తూర్పు) రుద్రేంద్ర టాండన్, గవర్నింగ్ బోర్డు సభ్యులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, అధ్యాపకులు, భాగస్వామ్య దేశాల రాయబార కార్యాలయాల ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan